# అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ జరగాలి




కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల
- పార్టీలో పలువురి చేరిక

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 11: ధర్మపురి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో చర్చ జరగాలని, మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికీ వివరించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్ కార్యకర్తలకు సూచించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ధర్మపురి, బుగ్గారం, వెల్గటూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీల నాయకులు, కార్యకర్తలు దాదా పు 300 మంది మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వెల్గటూర్ మండలం పాతగూడురుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు పొనుగోటి యుగంధర్‌రావు తన అనుచరులు దాదాపు వంద మందితో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. కిషన్‌రావ్‌పేట గ్రామానికి చెందిన యువకులు దాదాపు వంద మంది మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. బుగ్గారం మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జక్కుల లింగయ్య, ఉపాధ్యక్షుడు భారతపు రమేశ్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది మున్నూరు కాపులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గత కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులయై పార్టీలో చేరామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.




ధర్మపురి: ఓటరు కాళ్లు పట్టుకొని కారుగుర్తు కు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ కార్యకర్త



వెల్గటూర్: ఎండపల్లి మండలంలోని గుల్లకోటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

# బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

- కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రభుత్వ పథకాలు వివరించి.. కారు గుర్తుకు ఓటెయ్యాలని విన్నపం




గొల్లపల్లి: దట్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి/ ధర్మపురి రూరల్, నవంబర్ 11: పట్టణంలోని 2, 3, వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి ఈశ్వర్ కృషి వల్లే తొమ్మిదేళ్ల కాలంలో ధర్మపురి ఊహించని అభివృద్ధి సాధించిందన్నారు. టెంపుల్ సిటీ మరింత అభివృద్ధి సాధించాలంటే బీఆర్ఎస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, గడ్డం బాలరాజు, కాశెట్టి విజయ్, హరిబాబు, రవి పాల్గొన్నారు.

వెల్గటూర్, నవంబర్ 11: ఎండపల్లి మండలంలోని గుల్లకోటలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు చొప్పదండి బుచ్చిలింగం, ఉపాధ్యక్షుడు గౌరి చిరంజీవి, నాయకులు ముంజ మొగిలి, నారాయణ, సుంచు మల్లేశం, దామోదర్ తదితరులు ఉన్నారు.

గొల్లపల్లి, నవంబర్ 11: దట్నూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, వైస్ ఎంపీపీ సత్తయ్య, సర్పంచులు పావని-నగేశ్, రవీందర్, ఎంపీటీసీలు అశోక్, మహబూబ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అమ్జద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రవీందర్, నాయకులు రాజేందర్, రవి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి, నవంబర్ 11: పెగడపల్లి, లింగాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మంతి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



పెగడపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

సారంగాపూర్, నవంబర్ 11: బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన కొల్లూరి రమేశ్ వారం రోజుల కిత్రం గల్ఫ్‌లో మృతి చెందాడు. శనివారం బాధిత కుటుంబసభ్యులకు ఖర్చుల కోసం సర్పంచ్ గుడిసె శ్రీమతి-జితేందర్ యాదవ్ బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆడెపు సరోజన, మల్లేశం, రామగిరి రాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ పూడూరి పోచన్న, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర ప్లే స్కూల్లో ముందస్తు దీపావళి

జగిత్యాల, నవంబర్ 11: జిల్లా కేంద్రంలోని రవీంద్ర ప్లే స్కూల్లో దీపావళి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 'క్రాకర్స్ వద్దు - పర్యావరణం ముద్దు' అనే నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్లే స్కూల్ నిర్వాహకుడు కే సుమన్ రావు, పాఠశాల డైరెక్టర్ బీ శ్రీధర్ రావు, బీ హరిచరణ్ రావు, జే మౌనిక, జే రాజు, కే కిషన్‌తో పాటు విద్యార్థులు, పోషకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక



బీజేపీ మండల ఉపాధ్యక్షుడికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి రూరల్, నవంబర్ 11: పెద్దపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు, వార్డు సభ్యుడు వేల్పుల వెంకటేశ్ బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఇక్కడ ఎంపీటీసీ తోట నర్సమ్మ శ్రీనివాస్, నాయకులు మెండ కిరణ్, పిడుగు నరేందర్, కల్వల నరేశ్, పుట్ట కార్తీక్‌యాదవ్ ఉన్నారు.

## బీజేపీకి ఓట్లు అడిగే అర్హత లేదు

తెలంగాణచౌక్, నవంబర్ 11: తెలంగాణ విభజన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీకి తెలంగాణలో ఓట్లు అడిగే అర్హత లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు యువతకు ఏటా కోటి ఉద్యోగాలను ఇస్తామని వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాలను విస్మరించినట్లు ఆరోపించారు. జిల్లాకో నవోదయ, కేంద్రీయ విద్యాలయం, సైనిక్ స్కూల్, ట్రిపుల్ ఐటీ లాంటి విభజన హామీలను ఎందుకు అమలు చేయలేదో రాష్ట్ర బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి గెలిపించాలి

- రెగ్జిన్ షాపు యజమానులకు గులాం అహ్మద్ పిలుపు

కలెక్టరేట్, నవంబర్ 11: ముస్లింల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న బీఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని, కరీంనగర్ నుంచి పోటీ చేస్తున్న గంగుల కమలాకర్‌ను నాలుగోసారి అత్యధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపాలని ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. నగరంలోని రెగ్జిన్ దుకాణాల యజమానులు శనివారం గులాం అహ్మద్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ పాలకులు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. స్వరాష్ట్రంలో ముస్లింల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎంతగానో పాటుపడిందన్నారు. ప్రధానంగా విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముస్లింలకు పెద్దపీట వేస్తూ వెనుకబాటుతనం నుంచి కాపాడుతోందన్నారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ సూచనతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు. రెగ్జిన్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నికల అనంతరం మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సహకారంతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెగ్జిన్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జహంగీర్, రిజ్వాన్, షేక్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడిగా శ్రీహరిరెడ్డి

గంగాధర, నవంబర్ 11: బీఆర్ఎస్ యువజన విభాగం చొప్పదండి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన మోతె శ్రీహరిరెడ్డిని నియమిస్తూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని మధురానగర్‌లో శనివారం శ్రీహరిరెడ్డికి ఉత్తర్వు పత్రం అందజేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రవిశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొత్త జైపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.